నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
శుక్రవారం
16,మే 2025

# మున్సిపల్ అధికారులు ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టింది



**నాగర్‌కర్నూల్-నవభూమి:** నాగర్‌కర్నూల్ పట్టణంలో మున్సిపల్ అధికారులు ఆక్రమణల తొలగింపునకు చర్య లు చేపట్టింది. ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ, ఫు ట్‌పాత్‌ను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న చిరువ్యాపారాలను తొలగించారు. చాలాకాలంగా ప్రధాన రహదా రి పొడవునా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ముందు భాగంలో పండ్లు, టిఫిన్ సెంటర్లు, టీ కొట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను నడుపుకొంటూ చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారు.అయితే ఆక్రమణలు చేసి వ్యాపారాలు చేస్తున్నారన్న కారణం చూపి బుధవారం వస్తు సామగ్రి ఉండగానే దుకాణాలను జేసీబీతో తొలగించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడ నుంచి కొల్లాపూర్ చౌరస్తా వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణాల ముందు భాగాలు, నల్లవెల్లి రోడ్డులోని ఆక్రమణలు చేసి వ్యాపారం చేస్తున్న వా టిని తొలగించారు. మున్సిపల్ అధికారులు ఇందు లో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాల యం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్డుపై ఇరువైపులా ఆక్రమణలను తొలగించారు.చిరు వ్యాపారులు వస్తు సామగ్రి, పండ్లు, వం టివి ఉండగానే జేసీబీతో తొలగించడంతో వ్యాపారులు మండిపడ్డారు. ఎలాంటి సమాచారం లేకుండా తమ వ్యాపారాలను తొలగించడం ఏం టని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా వేశారంటూ రేకుల షెడ్లు, తడకలను పోలీ స్ బందోబస్తు మధ్య మున్సిపల్, రెవెన్యూ అధికారులు తొలగించేశారు. ఇదిలా ఉం డగా ఎలాంటి అనుమతుల్లేకుండా ఇంటి నిర్మాణాలు, ఆక్రమణలు చేయడంతోపాటు సెల్లార్ వంటి నిర్మాణాలు చేపట్టినవారి గురించి పట్టించుకోకుండా రోడ్డుపై చిన్నచిన్న వ్యాపారాలు చేస్తున్న తమపై మున్సిపల్ అధికారులు ప్రతాపం చూపడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను



**గరిడేపల్లి-నవభూమి** :మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై పునరువైభవానికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు లిఅమరారపు శ్రీమన్నారాయణలి గారి ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కమిటీ టిడిపి అధ్యక్షుడిగా లికీసరి నాగయ్య ముదిరాజ్,లిప్రధాన కార్యదర్శి గా పోలగాని సురేష్ గౌడ్‌లిలి లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో కీసరి నాగయ్య మాట్లాడుతూ. మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. త్వరలో జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి సమాయత్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని, తెలంగాణలో అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిందని.ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని. ఈనాటికి గ్రామాల్లో సిసి రోడ్లు, వ్యవసాయ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం, పాఠశాల భవనాలు, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు, బస్టాండ్, సబ్ స్టేషన్, వంటి మౌలిక సదుపాయాలు కేవలం తెలుగుదేశం హయాంలో జరిగినవేనని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలకు, నందమూరి, నారా, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో బడిబాట



**గరిడేపల్లి-నవభూమి:** ఈరోజు గరిడేపల్లి మండలంలోని కల్మల్ చెర్వు గ్రామంలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్రీ పానుగోతు ఛత్రునాయక్ గారు పాల్గొన్నారు.డి ఈడు పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు (ఉచిత పాఠ్యపుస్తకములు, నోట్ పుస్తకములు, వర్క్ బుక్కులు, మధ్యాహ్న భోజనము, వారానికి మూడు గుడ్లు, ఉచిత ఏకరూప దుస్తులు, రాగి జావా, ట్రాన్స్‌పోర్ట్ అలయన్స్ మొదలగు) కల్పిస్తుందని అంతేకాకుండా ప్రభుత్వ శిక్షణ పొందిన క్వాలిఫైడ్ టీచర్లు పాఠశాలలో అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేశారు.కల్మల్ చెరువు గ్రామంలో ని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులు కూడా ఉన్నారని క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్నందువలన గ్రామస్తులంతా కూడా బడి ఈడు పిల్లలందరినీ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉపాధ్యాయులతోపాటు ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు మరియు ఉపాధ్యాయులు రవి , శ్రీను , నాగయ్య , సైదిరెడ్డి , పుష్పలత , విజయలక్ష్మి , రేణుక , సి ఆర్ పి అశోక్ కుమార్, గ్రామస్తులు గిరి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జడ్విగూడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్‌లను ఆహ్వానించిన ఇన్చార్జి ఏడిఎ సైదా




**మిర్యాలగూడ నవభూమి మే 14:**-మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలో ఈ నెల 16 న జరగనున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను కార్యక్రమానికి ఆహ్వానిస్తూ వారికి కరపత్రాలను ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి.సైదానాయక్ అందజేశారు. ప్రభుత్వం ముందస్తు చర్యలలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని గ్రామాలలో నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉత్తమ రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందరూ పాల్గొనడం జరుగుతుందనీ తెలిపారు. రైతులు అందరూ కార్యక్రమానికి హాజరై శాస్త్రవేత్తల సలహాలు సూచనలు అడిగి తెలుసుకోవలసిందిగా కోరారు. ఆయన వెంట కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రావు ఉన్నారు.



## ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 15** :ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అధ్యక్షతన మే - 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీపరీక్షలపైసంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 2025ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షలు(థియరీ)ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.మొదటి ఏడాది పరీక్షలుఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకని, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరగనున్నాయన్నారు.జిల్లాలో ఏర్పాటు చేసిన(10)పరీక్ష కేంద్రాల్లో (2383) మంది మొదటి సంవత్సరం విద్యార్థులు (1560) రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం (3943) మంది విద్యార్థులుఈపరీక్షలకుహాజరవుతున్నారని వెల్లడించారు.ఈమేరకు (10) మంది చీఫ్ సూపరింటెండెంట్లు(10)మంది డిపార్ట్ మెంటల్ అధికారులు (01) అదనపు చీఫ్ సూపరింటెండెంటు (01) కస్టోడియన్, (01) ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమించామన్నారు. నిర్దేశించిన మూడు మార్గాల ద్వారా ప్రశ్న పత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు.ఆయా పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు) సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయాపరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేవిధంగాఅధికసంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు.అలాగే డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్బిఐఈ.సీజీజీ.గౌట్.ఇన్ ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు స్క్రైబ్ సౌకర్యాన్ని కల్పించాలని అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించి ప్రతికేంద్రంలో ర్యాంప్ వసతి తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.విద్యార్థులు ఏమైనా సందేహాలు ఉంటే టెలీ మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416లో సంప్రదించాలని, తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని కోరారు.ఈసమన్వయ సమావేశంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి బీసీసంక్షేమఅధికారి రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ యార్డ్‌కు ఇసుకను

# తరలించే నిర్వహణ బాధ్యతలు మాకు ఇవ్వాలి

◆ **పగిడిద్దరాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ డిమాండ్**



**మంగపేట,మే 15(నవభూమి):** గోదావరి నది నుండి స్టాక్ యార్డుకు ఇసుకను తరలించే నిర్వహణ బాధ్యతలు పగిడిద్దరాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ కు అప్పగించాలని గురువారం నాడు పత్రికా ప్రకటనలో సొసైటీ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగపేట మండలం వాడగూడెం గ్రామంలో మా సొసైటీ 2010 సంవత్సరంలో 1964 చట్టం ప్రకారం రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు పొంది ఉందన్నారు. కానీ ఇక్కడ మాత్రం శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ కేవలం జూన్ 03వతేది 2023లో 1995 చట్టం ప్రకారం అనుబంధ సంస్థలతోమాత్రమే రిజిస్టర్ చేసుకోబడింది. ఇది ప్రైవేట్ పన్నులు చిన్నచిన్న సంస్థల కొరకు లోన్ తీసుకొనెందుకు ఉపయోగపడుతుంది. ఇసుక క్వారీలు చేయడానికి కుటుంబంలో ఒకరికి మాత్రమే సభ్యత్వం ఉంటుంది అని సొసైటీ చట్టంలో చెబుతుంది అని వారు అన్నారు. కానీ 1964 చట్టం ప్రకారం సొసైటీలో అన్ని కుటుంబాలకు సభ్యత్వం ఇచ్చి ఉన్నది. కానీ ఈ కుటుంబం నుండి కొందరిని విడదీసి 1995 చట్టంలో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీలో ద్వంద్వ సభ్యత్వం తీసుకొన్నారు అని అన్నారు. ఈ విషయాన్ని కోర్టు నిర్ధారించి మ్యాక్ సొసైటీ కి ఇచ్చినటువంటి నిర్వహణ బాధ్యతలు రద్దు చేయాలని తెలిపింది. కావున మా గ్రామంలో ఉన్న అన్ని కుటుంబాలకు న్యాయం న్యాయం జరగాలంటే అన్ని ప్రభుత్వా అనుమతులతో కూడిన పగిడిద్దరాజు సమ్మక్క సారక్క ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ కు గోదావరి నది నుండి స్టాక్ యార్డుకు ఇసుకను తరలించే నిర్వహణ బాధ్యతలను మాకు అప్పగించాలి అని వారు కోరారు. కావున కలెక్టర్ టి ఎస్ ఎం డి సి వారు జోక్యం చేసుకొని అన్ని అనుమతులు ఉన్న మా సొసైటీ కి నిర్వహణ బాధ్యతలు అప్పగించి మా గ్రామానికి ఉపాధి కల్పించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క ఇసుక క్వారీ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు వాసం మల్లయ్య, ఉపాధ్యక్షులు పోలబోయిన రవరాజు, మాజీ ఉపాధ్యక్షులు వాసం బుచ్చయ్య, మడి సతీష్, రాధాకృష్ణ,వాసం జమున, కల్తీ లక్ష్మి, వాసం లక్ష్మి, వాసం రజిత, మల్లికార్జున్, నరసయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు

◆ **ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**






**కాళేశ్వరం/కాటారం మే 15 నవభూమి ప్రతినిధి:** కాళేశ్వరం త్రివేణి సంగమం గురువారం రోజున వేద మంత్రోచ్ఛరణలతో మారుమోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి.గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది.ఇప్పటి వరకూ సాంప్రదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.గోదావరి,ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.44 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి.గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహించారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,హై కోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి లతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హజరయ్యారు.విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరు నికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పణ చేశారు.అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలను కూడా నిర్వహించారు.శ్రీ గురుమదానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి,శ్రీ శుభానంద దేవి, సరస్వతి మాత ఆలయాలను ప్రముఖులు సందర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా ఆశీస్సులు పొందాలని సూచించారు.

## దేవరుప్పుల మండలంలో

# ఘనంగా సంస్థాగత సన్నాహక సమావేశం






**పాలకుర్తి నవభూమి మే 15** :జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్లో నిర్వహించిన సంస్థాగత సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా గురువారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా, దేవరుప్పుల మండలంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ర్యాలీలో మహిళలు, యువత, పెద్ద ఎత్తున, పాల్గొని నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా తీర్చిదిద్దారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..బూతు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పార్టీ జెండా పట్టి పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది,ప్రజలే మా బలం.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములుగా ముందుకు రావాలి.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెంచడమే మా లక్ష్యం అన్నారు.దేవరుప్పుల మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాం.పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే, వచ్చే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించగలం అని తెలిపారు.ఈసందర్భంగా ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎన్నటికీ మర్చిపోము, కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కప్పుడుకుంటాం.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలి.దేవరుప్పుల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్నివిధాలా కృషి చేస్తాం.ప్రభుత్వం ద్వారా లభిస్తున్న అవకాశాలను ప్రతి గ్రామానికి చేర్చడం మా లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినెటర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సంఘీభావంతో కూడిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి చర్చనీయాంశమైంది.

# ఏకగ్రీవంగా ఇసుక క్వారీ పేసాగ్రామ సభ ఆమోదం





**మంగపేట మే 15(నవభూమి ):** మంగపేట మండలం రమణక్కపేట గ్రామం లో గురువారం పంచాయతీ ప్రత్యేక అధికారి చందా భద్రయ్య, పంచాయితీ కార్యదర్శి కోరం రాజు ఆధ్వర్యంలో ఎంపీడీఓ బద్రునాయక్ అధ్యక్షతన రమణక్కపేట,గొల్లగూడెం ఇసుక రీచ్ లకు పిసా గ్రామసభ నిర్వహించారు. గ్రామం మొత్తం 106 గిరిజన ఓటర్లు ఉండగా పిసా గ్రామ సభకు 88 మంది గిరిజన ఓటర్లు హాజరై రమణక్కపేట,గొల్లగూడెం ఇసుక రీచ్ ల నిర్వహణ బాధ్యతలను రిజిస్టర్ సోసైటీ అయిన కొమరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం లిమిటెడ్ కు అప్పగించెందుకు చేతులు ఎత్తి వారి యొక్క మద్దతును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ పిసా గ్రామ సభలో పిసా మొబిలైజర్ పోలేబోయిన యస్వంత్,పిసా కార్యదర్శి గొంది ప్రసాద్, పిసా ఉపాధ్యక్షులు సముద్రాపు నాగరాజు,పిసా కమిటీ సభ్యులు మరియు సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వీడీసీ కమిటీలో యువ నాయకులకు అవకాశం కల్పించాలి

## పోదుమూరు మంగపేట కుల సంఘాల నాయకులు



**మంగపేట, మే 15(నవభూమి ):** :ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో కుల సంఘాల యువ నాయకులను కూడా గ్రామ పంచాయతీ లో వీడీసీ కమిటీ లో అవకాశం కలిపించాలి యువ నాయకులే రాబోయే తరానికి ఆదర్శం యూత్ లేకుంటే ఏ పార్టీ ఐన ముందుకు రాలేదు గెలవలేరు ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వీడీసీ కమిటీలలో యూత్ ను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి ఒక్క సంవత్సరా%శీ% ముందే ములుగు జిల్లాలో వీడీసీ కమిటీని వేయాలని ఆదేశాలు కలెక్టర్ ఇచ్చారు. కానీ కొన్ని గ్రామ పంచాయతీ లలో అమలు చేశారణి సమాచారం కొన్ని పంచాయతీ లలో వేయలేదు మంగపేట ఎంపీడీఓ ఈ విషయం ను పై అధికార్లకు తెలియజేసి వెంట్టనే వీడీసీ కమిటీని వేయాలని పోదుమూరు మంగపేట పంచాయతీ యూత్ నాయకులు గురువారం ఎంపీడీఓ కి మరియు కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మంగపేట మండలంలో సర్పంచ్ ఎన్నికలు లేక 17 సంవత్సరాలు అవుతుంది వీడీసీ కమిటీ లలో యూత్ ను నియమించాలి యూత్ తోనే ఏదైనా సాధ్యం అవుతుంది ఈ రోజు పోదుమూరు మంగపేట గ్రామ పంచాయతీ గ్రామాలలో నివసిస్తునటువంటి పేదలకు అన్యాయం జరుగుతుంది ఈ కార్యక్రమం లో యువ నాయకులు కళల రాంబాబు, మానుపెల్లి వేణు, గుగ్గిళ్ల సురేష్, ఎర్రవుల రమేష్, లంజపెల్లి సారయ్య, మణుపెల్లి దేవేందర్, ఎట్ల అశోక్, ఎర్రవుల కృష్ణ, మాదాసు సంతోష్, పనేం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కమిటీల పేరుతో కాలయాపన కాదు, ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

**మహబూబాబాద్ టౌన్/ తొర్రూరు, మే 15, నవభూమి ప్రతినిధి:** కమిటీల పేరుతో సమయం వృథా చేయకుండా ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూరులో జిల్లా కార్యదర్శి కొండం జనార్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు.చిన్నారెడ్డి కమిటీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని క్యాబినెట్ సబ్ కమిటీ, నవీన్ మిట్టల్ నేతృత్వంలోని అధికారుల కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బలాస్టి రమేష్ కోరారు. “మేము బోనస్‌లు, అదనపు భత్యాలు లేదా అనవసర కోరికలు కోరడం లేదు. ధరల పెరుగుదలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డిఏలను రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఐదు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయి, మరో 15 రోజుల్లో ఆరో డిఏ కూడా చెల్లించాల్సి ఉంది,” అని ఆయన అన్నారు.ఐదేళ్లకు ఒకసారి నిత్యావసర ధరలు, జీవన వ్యయం ఆధారంగా పే రివిజన్ కమిషన్ ఏర్పాటు చేసి అమలు చేయాల్సి ఉందని, అయితే 21 నెలలు గడిచినా పే రివిజన్ రిపోర్ట్‌పై ప్రభుత్వం స్పందించలేదని ఆయన విమర్శించారు. వెంటనే రిపోర్ట్ తెప్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు, ఉన్నత పాఠశాలలకు నోట్‌బుక్స్, ప్రాథమిక పాఠశాలలకు వర్క్‌బుక్స్ అందజేయాలని కోరారు. జిల్లాలో మూతపడిన 144 పాఠశాలలను ఈ విద్యా సంవత్సరంలో తిరిగి తెరవాలని, 411 పాఠశాలలకు ప్రహరీ గోడలు, 130 పాఠశాలలకు మూత్రశాలలు లేని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, పీజీహెచ్ఎం హేమాద్రి, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్, భోగ సంపత్ కుమారస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబియా బాను తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హొటల్‌కు 20 మంది అందగత్తెలు



**వరంగల్-నవభూమి :**వరంగల్ పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం 4.42 గంటలకు హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హొటల్‌కు 20 మంది అందగత్తెలు చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా పర్యాటక శాఖ బి-2 బస్సులో అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటెమాల, హైతీ, హొండురాస్, మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరి నామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమణులు రాగా వీరికి హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు పి.ప్రావీణ్య, సత్యశారద, పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజి వాకేడేలు, డీసీపీ సలీమా, అధికారులు బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు. హొటల్ వద్ద బతుకమ్మ ఆడిపాడి సందడి చేశారు. తెలంగాణ చీరకట్టు, లంగావోని, బొట్టుతో ముస్తాబై వేయిస్తంభాల ఆలయానికి చేరుకోగా వారికి ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఆలయ ఈవో అనిల్‌కుమార్, ప్రధాన అర్చకుడు గంగు ఉపేందర్‌శర్మ స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో ఉన్న కోనేరును, వేయిస్తంభాల ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించే శిలాశాసనాన్ని పరిశీలించారు. శిలాశాసనంలో ఉన్న ఆలయ చరిత్రని వారికి గైడ్ వివరించారు. నందీశ్వరుడి సన్నిధిలో ఫొటోలు తీసుకున్నారు.

## 2025-26 విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్ టౌన్, మే 15, నవభూమి ప్రతినిధి:** 2025-26 విద్యా సంవత్సరానికి అత్యుత్తమ జూనియర్ కళాశాలల్లో ప్రవేశం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నరసింహస్వామి ప్రకటనలో తెలిపారు. మార్చి 2025లో 10వ తరగతిలో కనీసం400 మార్కులు లేదా 7.0 జీపీఏ పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలలు, సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్లు, జవహర్ నవోదయ విద్యాలయాలు, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద చదివిన విద్యార్థులు (డే స్కాలర్స్ సహా) దరఖాస్తు చేసుకోవచ్చు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రూ.1,50,000/-, పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ.2,00,000/- మించకూడదు. విద్యార్థులు మే 17, 2025 నుండి మే 31, 2025 వరకు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుతో పాటు 10వ తరగతి పాస్ మెమో, మీ-సేవా ద్వారా పొందిన కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్ కార్డ్ నంబర్, రేషన్ కార్డ్ వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహ విద్యార్థులకు 3 సంవత్సరాల బోనఫైడ్ ధృవీకరణ పత్రం జతచేయాలి. దరఖాస్తు సమయంలో విద్యార్థులు ప్రాధాన్యత క్రమంలో మూడు కళాశాలలను ఎంపిక చేయాలి. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఈ-పాస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల ఎంపిక స్వయంచాలకంగా జరిగి, కళాశాలలు కేటాయించబడతాయి.


## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 15:**ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.గురువారం, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామ పంచాయతీల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈసందర్భంగా సంబంధిత రిజిస్టర్లను ఓపీఎంఎస్లో నమోదుతో ధాన్యం కొనుగోళ్లు, రైతుల వివరాలను, కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం బరువును కొలిచే విధానం రికార్డుల నిర్వహణ,రశీదుల జారీ గురించి కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించ రాదన్నారు. ఓపీఎంఎస్లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు.ఈకేంద్రాల తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల సమర్థ నిర్వహణ, సమాచార హక్కు చట్టం అమలుపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



**మహబూబాబాద్ టౌన్, మే 15, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. డిపిఓ హరి ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిక్షణలో గ్రామసభల సామర్థ్యాన్ని పెంచడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, మహిళా గ్రామసభల నిర్వహణ, పారదర్శక పాలన, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజా ఫిర్యాదులపై సమాచారాన్ని సులభతరం చేయడంపై దృష్టి సారించారు. అలాగే, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రధాన అంశాలు, మహిళా, పిల్లల స్నేహపూర్వక పంచాయతీల ఏర్పాటు, గ్రామస్థాయి కార్యకలాపాలు, ప్రణాళికలపై వివరణాత్మక శిక్షణ అందించారు.పంచాయతీ కార్యదర్శులకు రాజ్యాంగం, పంచాయతీ రాజ్ చట్టం ద్వారా అందిన అధికారాలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, గ్రామస్థాయి ఉద్యోగులతో సమాచార భాగస్వామ్యంలో వారి పాత్రపై అవగాహన కల్పించారు.హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, శిక్షకులుగా మీర్జా మునవర్ బేగ్ (మండల పంచాయతీ అధికారి, డోర్నకల్) డి. మురహరి రావు (రిటైర్డ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మధిర) వ్యవహరించారు.



### వాడపల్లి పరిసర గ్రామాల్లో

## పైప్ లైన్ వేసి తాగు నీరందించాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**





**మిర్యాలగూడ, (దామరచర్ల), మే 15:-** వాడపల్లి పరిసర గ్రామాల్లో నెలకొన్న నీటి వారం లోపు పరిష్కరించి తాగు నీరందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో పలు శాఖల అధికారులు, అంబుజా (పెన్నా) ఇండియా సిమెంట్స్ పరిశ్రమలకు చెందిన అధికారులతో కలిసి గ్రామ సభ ఏర్పాటు చేశారు. అంతకుముందు గ్రామంలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యల పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, గ్రామంలోని ఆలయాల వద్ద సౌకర్యాల లేవని ప్రజలు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ డివిజన్ సరఫరాలో అంతరాయం జరగకుండా వెంటనే చర్యలు చేపట్టాలంటూ విద్యుత్ శాఖ అధికారులను కోరారు. గ్రామంలోని శ్రీ మీనాక్షి ఆగస్త్యేశ్వరస్వామి , శ్రీ లక్ష్మీనరసింహస్వామి, గంగమ్మతల్లి దేవాలయాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి మట్టి పోయించి చదును చేయాలని, భక్తులకు అదనపు షెడ్లు, వాహనాల పార్కింగ్ కోసం సౌకర్యాలను మెరుగుపర్చేందుకు సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు సహకారమందించి కృషి చేయాలన్నారు. దీంతోపాటు ఆయా



దేవాలయాల వద్ద పేదల కోసం కళ్యాణమండపాలు ఏర్పాటు చేయాలని పరిశ్రమల భాద్యులను కోరారు. గ్రామ అభివృద్ధిలో సమీప సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానన్నారు. తమది పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రజల వద్దకు పాలన చేరువ చేసేందుకే ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమస్యలు తీర్చేందుకు నేరుగా ఎమ్మెల్యే తమ గ్రామానికి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు పొదిల శ్రీనివాస్, కొండుటి సిద్దయ్య, కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, దుర్గ, ఆనంద్ , బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో పాలకుర్తి ఆడబిడ్డలపై

## వల్గర్గా మేసేజ్‌లు పెడితే తాట తీస్తా:ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి మే 15 :**జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్ లోదేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ముఖ్య అతిథులుగా బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జీ ఝాన్సీరెడ్డి లు మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని,అనుక్షణం ప్రజల్లో ఉంటూ గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను తెలియజేయాలని, జెడ్పీటీసీ,ఎంపిటిసిలు,సర్పంచులను గెలిపించుకోవాలని,దేవరుప్పుల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని,కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటామని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కీలక పాత్ర పోషించాలని,కాంగ్రెస్ పార్టీ ఘనత వల్లే ఈ రోజు మనం సన్న బియ్యం తింటున్నామని,అంతే కాకుండా స్థానిక ఎన్నికలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్ ఉందని,ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీ లైన్ లోనే పనిచేయాలని,అది ఎవరైనా,ఎంత పెద్ద నాయకుడైనా సరే ఊరుకునే ప్రసక్తే లేదని,స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేల ప్రకారమే సీట్లు ఇవ్వడం జరుగుతుందని,ఎవరికివచ్చినా కూడా మనందరం కలిసి వారిని గెలిపించుకోవాలని,దయాకర్ రావు పని అయిపోయిందని,నేను నాలుగు



సంవత్సరాలు కాదు నలభై సంవత్సరాలు ఇక్కడే ఉంటానని,దేవరుప్పుల మండలం అంటేనే పోరాటాల గడ్డని,మీరంతా కష్టపడ్డారు కాబట్టే ఈ దేవరుప్పులలో కాంగ్రెస్ జెండా ఎగరవేశారని,ఎవరెన్ని మాటలన్నా సహనంతో భరించా ఇక వినే ఛాన్సే లేదని,కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచే నాయకులకు చివరి అవకాశం ఇస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ పార్టీ అని,పాలకుర్తిలో ఏ ఆడబిడ్డపైన వాల్గర్గా మేసేజ్ లు పెట్టినా సహించేది లేదని,వచ్చే స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగరవేయాలని,అది మీ వల్లే అవుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో

## సమగ్ర విచారణ చేపట్టాలి

◆ వారంలోగా రేషన్ కార్డుల పరిశీలన పూర్తి చేయాలి ◆ టెలి కాన్ఫ్ రెన్స్‌లో అధికారులతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్
◆ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**కొత్తగూడెం మే 15 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు,ప్రజల నుంచి ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన అనంతరం క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పెండింగ్ భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పెండింగ్ ఎలక్షన్ దరఖాస్తులు పై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1679 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెండింగ్ దరఖాస్తులు వివరాలను నివేదిక సమర్పించాలని ఏ స్థాయిలో ఎన్ని రోజులు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్న వివరాలు తెలియ పరచాలని ఆదేశించారు. అధికారులు పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ, మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజా పాలన, మీ సేవ ద్వారా వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన వారంలోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటుందని, కాబట్టి పేదలకు అందించే సంక్షేమ పథకాల మంజూరులో రేషన్ కార్డు కీలకం అందువలన రేషన్ కార్డు కోసం చేసుకున్న దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త రేషన్ కార్డులు,అదనపు కుటుంబ సభ్యుల జతపరచటం, చనిపోయిన వారి పేర్లను తీసివేసే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎంత ధాన్యం ఉంది?సరిపడా బ్యాగులు అందుబాటులో ఉన్నాయా? లేదా ధాన్యం రవాణా అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా,చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తరలించడానికి ఎన్ని లారీలు అవసరమవుతుందో అంచనా వేసుకుని దానికి తగినట్టుగా రవాణాకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వాహనాలలో దాన్యం లోడింగ్ చేయడానికి సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు.ఎక్కడైనా ధాన్యం రవాణా లో ఇబ్బంది కలిగితే పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియపరచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కేవలం ధాన్యంలోని తేమను చూడటం మాత్రమే కాకుండా, రంగు మారిన ధాన్యం గుర్తించి ఆ ధాన్యాన్ని విడిగా లారీలలో కాకుండా ట్రాక్టర్ ద్వారా మిల్లర్లతో సమన్వయ చేసుకొని రవాణా చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు లేదా అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫారం 6,7, 8 లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఎన్నిక

**జూలూరుపాడు, మే 15 (నవ భూమి ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి కమిటీ ల నిర్మాణం లో బాగంగా గురువారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మోదుగు రామకృష్ణ,ఉపాధ్యక్షులుగా గుంటక నరసింహ, మండల ప్రధాన కార్యదర్శిగా ఉబ్బపల్లి రామును 15 మందితో కార్య వర్గాన్ని ఎన్నుకున్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

**జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య**





**కాటారం,మే 15 నవభూమి ప్రతినిధి:**పిల్లలకు ప్రతి రోజు ఉచిత కోడిగుడ్లు,అరటి పండ్లు ప్రదానం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు ఆజ్మీర శ్రీకాంత్ నాయక్,కాటారం వ్యాపారి మద్ది సంపత్ లను పలువురు ప్రశంసించారు.కాటారం మండల కేంద్రంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో ఉచిత కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ఈ శిక్షణ శిబిరం ను పిల్లలు అందరు సద్వినియోగం చేసుకోవాలని, వేసవి అనంతరం కూడా ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని పిల్లలు అందరు ఉపయోగించుకొని భవిష్యత్ లో క్రీడల్లో రాణించాలని కొనియాడారు.ఈ సందర్భంగా పిల్లలకు ఉచితంగా కోడిగుడ్లు,అరటి పండ్లు పంపిణి చేస్తున్న ఆజ్మీర శ్రీకాంత్ నాయక్,మద్ది సంపత్ లను పంతకాని సమ్మయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్,పున్నం రమేష్,ఓలపు శ్రీనివాస్, జాడి శ్రీశైలం,మద్ది సంపత్,అక్కపాక రమేష్,పిఈటీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముథోల్‌లో బుద్ధుడి విగ్రహాన్ని కూల్చడం దుర్మార్గం



**మిర్యాలగూడ నవభూమి మే 15:-** ముథోల్‌లో బుద్ధుని విగ్రహాన్ని తొలగించి, దళితులపై దౌర్జన్యం చేసిన మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవీపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశు రాములు డిమాండ్ చేశారు. మతోన్మాదంతో స్థానిక బీజేపీ ఎమ్మెల్యే అండదండలతో దళిత మహిళలపై కొందరు దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. రాళ్లు రువ్వి, కర్రలతో కొట్టటం వల్ల మహిళల తలలకు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. గాయాలపాలైన వారిపైనే అక్రమ కేసులు పెట్టి రిమాండ్ చేయటమేంటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఘటనపై తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కెవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు తప్పవని. హెచ్చరించారు.


## సీఎం సభలో పెద్దపల్లి ఎంపీ అనుచరుల ఆందోళనలు





**కాళేశ్వరం/కాటారం,మే 15 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాల సందర్భంగా గురువారం సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్కర పూజల్లో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా సరస్వతి విగ్రహ ఆవిష్కరణ సమయంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అనుచరులు ఆందోళన చేశారు. సరస్వతి పుష్కరాలకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఆహ్వానించలేదని పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేపట్టారు.దళిత ఎంపీ అయినందున పిలువ లేదా అని ఫ్లెక్సీలు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.దేవాదాయ శాఖ ప్రింట్ చేసిన ఫ్లెక్సీలలో కూడా ఎక్కడ కూడా ఎంపీ వంశీకృష్ణ ఫోటో పెట్ట లేదని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అంటే ఎందుకింత వివక్ష అని ధ్వజమెత్తారు.అక్కడకు పోలీసులు చేరుకుని ఆందోళన చేస్తున్న ఆందోళనకారులను నెట్టేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్టులతో ఆందోళనలు ఆపలేరని,దళితులను అవమాన పరుస్తే ఊర్కునేదే లేదని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అనుచరులు,దళితులు పేర్కొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి నవభూమి మే 15 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్దార్థ ప్రైవేట్ హై స్కూల్ ఎండీ జక్కుల రవీందర్ కుమారుడి ఎంగేజ్మెంట్ జనగాం లోని శ్రీ భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో జరగగా ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ స్కూల్ స్టాఫ్,యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



**భీమదేవరపల్లి-నవభూమి:**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరిగే కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రాలను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కనుమరుగవుతున్న కబడ్డీ ఆటను బతికించాలనే ఉద్దేశంతో ఈ క్రీడలు జరుగుతున్నాయని వివరించారు. నేటి యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్, మద్యానికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. యువత దురలవాట్లు బానిసై, ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెల్లడించారు. యువతను క్రీడల వైపు మళ్లించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపాలనే ఉద్దేశంతో గాంధీనగర్ అంబేద్కర్ పొదుపు సంఘం సామాజిక బాధ్యతగా తీసుకుందన్నారు. ఈనెల 23, 24, 25 తేదీలలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రీడలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.20,000, రెండవ బహుమతి రూ. 15000, మూడవ బహుమతి రూ. 10,000 నాలుగవ బహుమతి రూ. 5000 నగదు బహుమతులు ఇస్తామని తెలిపారు.క్రీడాకారులకు వచ్చిన అతిథులకు పూర్తి వసతులు కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పొదుపు సంఘం సభ్యులు తాళ్లపల్లి రాజయ్య, కుమారస్వామి, ప్రసాద్, అశోక్, ప్రభాకర్, ప్రభుదాసు, సిగ చిరంజీవి, మంద మహేందర్, గ్రామస్తులు గడ్డం కనకదారి, శివ, కొక్కుల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాసరావు



**చింతకాని నవభూమి, మే 15:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాసరావు సూచించారు. గురువారం మండల పరిధిలో ని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ పాఠశాలల్లో చదివే విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరం ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, డ్రాయింగ్, గుడ్ అండ్ రైటింగ్ మొదలైన అంశాలలో శిక్షణ ఇవ్వడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్న దన్నారు. వేసవి శిక్షణ శిబిరాన్ని చేసుకోవాలని, మధ్యాహ్న భోజనం సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో మాజీ మంత్రి ఎర్రబెల్లి విస్తృత స్థాయి సమావేశం


### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**పాలకుర్తి నవభూమి మే 15 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులతో వరంగల్ ఎల్కతుర్తి జరిగిన భారీ బహిరంగ సభ విజయవంతం అయిన సందర్భంగా, పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ సత్తా చాటాలని,ప్రతి ఒక్క ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు యూత్ విభాగానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలిపే దిశగా కష్టపడాలని ప్రతి ఒక్కరికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పుస్కూరి శ్రీనివాస్ రావుపాలకుర్తి మాజీ జడ్పిటిసి,నల్ల నాగిరెడ్డి పాలకుర్తి మాజి ఎంపీపీ,బొబ్బల అశోక్ రెడ్డిఎఫ్ఎస్సి ఛైర్మెన్ పాలకుర్తి,మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కారదర్శి,కారుపోతుల వేణుఎఫ్ఎస్సిఎస్ వైస్ ఛైర్మెన్,గుగ్గిల్ల యాకయ్యఎస్సీ సెల్ అధ్యక్షులు,దరావత్ యాకుబ్ నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు,కడుదుల కరుణాకర్ రెడ్డిపాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,జరుపుల బాలు నాయక్ బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,బానోత్ మహేందర్ నాయక్ పాలకుర్తి మండల యువజన నాయకులు,జోగు గోపి,అన్ని గ్రామల బీఆర్ఎస్ పార్టీల ఇంచార్జులు, మండల మరియు అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 250 మందికి అన్న ప్రసాదం పంపిణీ..



**కల్లూరు, నవభూమి, మే 15:** కల్లూరులోని శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరంలో దాతలు పానుగంటి పరశురాం, రాధా దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం సుమారు 250 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారికి రూ.15,116 లు అందజేయగా, భక్తులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేయగా పంపిణీ చేశారు. పానుగుంటి రాధా ఎక్సైజ్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దాతలకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతలను శాలువాతో సత్కరించి, సాయిబాబా జ్ఞాపికను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధా తల్లిదండ్రులు మాచర్ల నాగమల్లేశ్వరరావు, మాణిక్యమ్మ దంపతులు భక్తులు పాల్గొన్నారు.




### ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను

# ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి

◆ ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి ◆ ప్రతి వారం ఆయిల్ పామ్ సాగు తోటల ఫీల్డ్ విజిట్

◆ ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 15:** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను, కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుందని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్ తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### పార్టీలో కష్టపడి పని చేస్తున్న వారికి

# తప్పకుండా అవకాశాలు వస్తాయి

◆ మాజీ,ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్,ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి




**జనగామ నవభూమి ప్రతినిధి మే 15 :**కాంగ్రెస్ అంటేనే ప్రజల పార్టీ అని పార్టీ కోసం పనిచేసేప్రతీఒక్కరికీతప్పకుండాఅవకాశాలు వస్తాయని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.రఘునాథపల్లి మండలంలోనినిడిగొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో గురువారం నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జనగామ జిల్లా పిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లింగం యాదవ్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గారు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అహ్మద్, కూడా చైర్మన్ ఇనుగాల.వెంకట్రాంరెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొనీ మాట్లాడారు.పార్టీ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలనిసమర్థులను ఎంపికచేసి బలమైన నాయకత్వాన్ని తయారు చేయాలన్నారు. పదవుల గురించి ప్రత్యేక అభిరుచులు ఆలోచనలు లేవనీ నాయకత్వం పరంగా పార్టీని బలోపేతం చేయడమే ముఖ్యమనిఆన్నారు .పైరవీలు ఉండవని కష్టపడి పని చేసేవారికే అవకాశాలువస్తాయని పదవులకు సీనియార్టీతో పాటు సమర్థత కలిగిన అర్హులకు పదవులు అందజేయాలన్నారు.మనందరం కాంగ్రెస్పార్టీ కుటుంబ సభ్యుల అని త్వరలోనే మరో1000పైగా ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయన్నారు. మొదటి లిస్టులో ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులకు సెకండ్ లిస్టో ఇప్పించే బాధ్యత తీసుకుంటా మన్నారు ఏజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని నీటిపారుదులతోపాటు విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.నియోజక వర్గంలో అనేక రిజర్వాయర్లు, అనేక పంట కాల్వలు ఉన్నాయని రానున్న రోజుల్లో ప్రతి ఎకరానికి, ప్రతిగ్రామానికి సాగునీర%అశీ%దించే బాధ్యతతో రానున్న రోజుల్లో నియోజక వర్గంలో ఆయకట్టు పెరిగి ధాన్యం దిగుబడి మరింత పెరుగుతుందన్నారు.ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబు పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ ఏర్పాటుకు 148కోట్లు మంజూరయ్యానన్నారు.అశ్వరావుపల్లి కుడికాలువ ద్వారా రఘునాథపల్లి లింగాల గణపురం మండలాలకు సాగునీరుఅందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని,చిల్పూర్, వేలేరు మండలలోని ఎగువ ప్రాంతాలకు మల్లన్న గండి ఎత్తిపోతల లకు 104కోట్లు మంజూరు తెచ్చుకున్నామన్నారు. జూలైలోపు మల్లన్న గండి ఎత్తిపోతల పనులు పూర్తి చేసి ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు గోదావరి జిల్లాలను ప్రతి ఎకరానికి ప్రతి గ్రామానికి అందజేస్తామన్నారు.ఘనపూర్ నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ను తీసుకురావడం జరిగిందని ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ ఆఫీసెస్ కాంప్లెక్స్ ను నిర్మించుకో బోతున్నామన్నారు.బీఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఒక్కఏడాది కాంగ్రెస్ పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలో 4లక్షల 50వేలఇందిరమ్మఇండ్లుఅందిస్తున్నామని,రైతులకు మద్దతుధరతో పాటు సన్నాలకు 500బోనస్ అందిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పాలనలో పేదలఆకలి గురించి ఆలోచించి రేషన్షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని,పార్టీ బలంగా ఉంటేనే ప్రతిఒక్కరికి బ్రతుకు దేరువన్నారు.ఎవరైతే ప్రభుత్వం పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారో వాటిని తిప్పుకొట్టాలని ఎవరైతే ప్రజల్లో ఉంటూ ప్రజల మన్ననాలు పొందు తారో వారికి పూర్తి సహకారం మద్దతు ఉంటుందన్నారు.ఎవడైనా మన వైపు చూడాలంటే భయపడాలని బిఆర్ఎస్ బీజేపీపార్టీలు అక్కసుతో, అహంకారంతో మాట్లాడుతున్నాయన్నారు.కలిసి కాంగ్రెస్ పార్టీని మనం కాపాడుకుంటే పార్టీ మనలని కాపాడు తుందని అందరం కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి గ్రామాలు మండ లాలనుఅభివృద్ధిచేసుకుందామనినియోజక వర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు.మండలాల్లో, గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ వద్దకు రండని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, దేవాలయ కమిటీ చైర్మన్లు సమన్వయకమిటీ సభ్యులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిపిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పిల్లలమర్రి వద్ద సందడి చేయనున్న భామలు

**మహబూబ్‌నగర్-నవభూమి:**పర్యాటక జిల్లా పాల మూ రులో వివిధ దేశాల సుందరీ మణులు సందడి చేయ నున్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పిల్లల మర్రికి ప్రపంచ సుందరీమణులు వస్తుండ డంతో పాలమూరుకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. దాదాపు 750 ఏండ్లకుపైగా పురాతనమైన పిల్లలమర్రికి అంత ర్జాతీ య ఖ్యాతి లభించినట్లయ్యింది. 10 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న 72వ మిస్ వరల్డ్ పోటీలకు రాజ ధాని హైదరాబాద్ వేదికగా మా రింది.ఈ పోటీల్లో పాల్గొనే వివి ధ దేశాలకు చెందిన 22 మంది సుందరీమణులు 16వ తేదీన మహబూబ్‌నగర్ సమీపంలోని పిల్లలమర్రి పర్యాటక ప్రాం తాన్ని సందర్శించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రసిద్ధ మహా వృక్షం వద్దకు రానున్నా రు. పిల్లలమర్రితోపాటు అక్కడే ఉన్న పురావస్తు మ్యూజియం, రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని వారు సందర్శించనున్నారు. వీరికి స్వాగత ఏర్పా ట్లు పూర్తి చేశారు. ఇందుకోసం పోలీస్, రెవెన్యూ యంత్రాంగం భద్రతా ఏర్పాట్ల ల్లో నిమగ్నమైంది. అత్యంత భారీ భద్రత మధ్య వీరి పర్యటన కొనసాగనున్నది.ఇప్పటికే కలెక్టర్ విజయేందిరబోయి నేతృ త్వంలో అధికారులు ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. భద్రతా చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పిల్లలమర్రి ప్రాంతాన్ని పోలీసులు వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ఎలాంటి అవరోధాలు లేకుండా ఊడల మర్రిని చూపించి మరపురాని ఆతిథ్యం ఇవ్వనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. అతి థులకు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పూర్తి చేయనున్నారు. రెండ్రో జుల నుంచి సందర్శకులను పిల్లలమర్రిలోకి అనుమతించడం లేదు. కాగా ఉమ్మడి జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూ స్తున్నారు. కానీ ప్రజలకు, సందర్శకులకు ఎలాంటి అనుమతిని లేదని అధికారులు చెబుతున్నారు.

# జోగినిల చౌదరి బిరుదాంకిత కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ

### డా.కడియం కావ్యకి ఘనస్వాగతం పలికిన జోగినిలు

### ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి చర్యలు చేపడతా



**జనగామ నవభూమి ప్రతినిధి మే 15 :**ఓరుగల్లు శివశక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చౌదరి బిరుదాంకిత కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారుట్రాన్స్జెండర్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యఅన్నారు. హంటర్ రోడ్లోని నాని గార్డెన్స్లో గురువారం నిర్వహించినఓరుగల్లు శివశక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చౌదరి బిరుదాంకిత కార్య క్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్ల ఆరోగ్యంతో పాటు వారికి అందాల్సిన పథకాలవిషయంలో సహకారం ఉంటుందని ఎంపీ తెలియజేశారు. ఆధార్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డుల జారీకి చర్యలు, పేరు మార్చుకోవాలని అనుకుంటే చేయవలసిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉమెన్ ఎంపవర్మెంట్కార్యక్రమంలోమహిళా సమస్యలతో పాటు ట్రాన్స్ జెండర్ల సమస్య లను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లినట్లుతెలియ జేశారు.ఈభూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరికి సర్వఅధికారాలు హక్కులుఉంటాయన్నారు. ట్రాన్స్ జెండర్ల సంఘానికి గుర్తింపు రావాలి అంటే ఎక్కడైతే వెనుకబడుతామే అక్కడే గుర్తింపును పెంచుకోవాలని సూచించారు. ఎన్నికల్లో సైతం పోటీ చేయాలని అప్పుడే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. 2019లో ట్రాన్స్ జెండర్ యాక్ట్ అనేదివచ్చిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పార్లమెంట్ స్థాయిలో గురించి మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలోవరంగల్,నల్గొండ జిల్లాల జోగినిలు పాల్గొన్నారు.

# అంబేద్కరిస్ట్ కమటం లక్ష్మీనారాయణ మరణం

### నివాళులర్పించిన జాతీయ మాల మహా నాడు నేతలు



**ఇల్లెందు టౌన్ మే 15 నవభూమి ప్రతినిధి:**ఇల్లెందు పట్టణంలోని సీనియర్ అంబేద్కరిస్ట్ కమటం లక్ష్మీనారాయణ సింగరేణిలో ఉన్నత పదవులు అలంకరించిన నిరా డంబర స్నేహశీలి మృదుస్వభావి అయిన లక్ష్మీనారాయణ మరణం అంబేద్కర్ భావజాలాలు కలిగిన వ్యక్తులకు తీరనిలోటని, వారి కుటుం బానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఇల్లందు మాల మహానాడు నేతలు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజ్, కార్యదర్శి అబ్బూరి సునీల్, సీనియర్ నాయకులు పాలమూరు బాలకృష్ణ, అడ్వకేట్, పీజే సుందరం, మేడిపల్లి బాబురావు, చిలిమల్ల బాబురావు, బోల్లెద్దుల రవితేజ, పిల్లి బాబురావు, రాకురి బాబురావు, డివిజన్ అధ్యక్షులు కాలే పుల్లయ్య, తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు.

# 20న జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

### గుండాలలో టియుసిఐ సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**గుండాల మే 15 నవభూమి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) గుండాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న దేశవ్యాపితంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గుండాల మండల కేంద్రంలో సమ్మె కోసం ముద్రించిన ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో టి యు సి ఐ గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి, కోరం శాంతయ్య, మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులకు అనకూలంగా ఉండే చట్టాలను సవరించి వాటి స్థానంలో కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులకు 8 గంటల పని లేకుండా సమ్మె హక్కు లేకుండా చేస్తుందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔర్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ అప్రెంటిస్ థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలి కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి, కనీస పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి స్కీం వర్కర్స్ కి కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ గ్రేట్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించి సంవత్సరానికి రూ.200 రోజులు పని కల్పించి రోజుకి 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రాష్ట్ర సంఘాలు ఈనెల 20న మోడీ ప్రభుత్వా ప్రజా కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సంఘటిత అసంఘటితంగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోగుండాల ఏరియా కమిటీ నాయకులు, కోటి రియాజ్, గడ్డం రమేష్, కోడూరి జగన్ ఇంకా, తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు నగదు దొంగలు వ్యక్తులను అరెస్ట్:విలేఖరుల సమావేశంలో సీఐ సతీష్ వెల్లడి



**పాల్వంచ మే 15 నవభూమి ప్రతినిధి:** ఇద్దరు వ్యక్తులను బెదిరించి నగదు, మొబైల్, ను బలవంతంగా లాక్కొని వెళ్లిన శేఖరం బంజార ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించి నట్లు స్థానిక డిఎస్పి సతీష్ తెలిపారు. గురువారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 12 తేదీ రాత్రి సుమారు పది గంటల సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు నుంచి సోనియా నగర్ పోయే దారిలో పాల్వంచకి చెందిన తిరుమల రాజు, అతని బావ మంగయ్య ఇద్దరూ కలిసి మోటార్ సైకిల్ పై వెళుతుండగా మార్గ మధ్యలో శేఖరం బంజర ఊరి చివరన రైల్వే ట్రాక్ పక్కనే గల రోడ్డు పై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆటోని దారికి అడ్డంగా నిలిపి, మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి, వారిని కొట్టి, వారి వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, ఐదు వేల రూపాయల నగదు బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పారిపోయారని, తిరుమల రాజు అనే వ్యక్తి 13 న స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఫిర్యాది ఇచ్చిన ఆధారాల ప్రకారంగా ఆటో నెంబర్, ఆటో వెనుక సోగ్గాడు అని వ్రాసి ఉంటుందని తెలుపగా దాని ప్రకారం దర్యాప్తు చేస్తుండగా, గురువారం మధ్యాహ్నం నేరానికి పాల్పడి నటువంటి వ్యక్తుల గురించి నమ్మదగిన సమాచారం రాగా, ఇట్టి వ్యక్తులను పాల్వంచ నవభారత్ ఏరియా నందు పట్టుకొని విచారించగా శేఖరం బంజార ప్రాంతానికి చెందిన బానోతు కిషోర్, బానోతు కుమార్, భూక్యా పవన్ అనే వ్యక్తులు నేరానికి పాల్పడినట్టు అంగీకరించారని తెలిపారు. అనంతరం ఆ వ్యక్తుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన ఆటో, ఫిర్యాదు వద్ద బలవంతంగా లాక్కున్న సంసుంగ్ స్మార్ట్ మొబైల్, వీరు ఖర్చుపెట్టగా మిగిలిన రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచటం జరుగుతుందని వివరించారు.

## లంబాడీలను తొలగించాలని 18న ఇల్లెందులో బహిరంగ సభ

### గుండాల మండలంలో విస్తృతంగా ప్రచారం

### నిర్వహించిన తుడుం దెబ్బ నేతలు

### బహిరంగ సభకు సిద్ధం అవుతున్న ఆదివాసీలు





**గుండాల మే 15 నవభూమి ప్రతినిధి:** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కలిసి వచ్చే సంఘాలతో మమేకమై పనిచేయాలని కోర్టులో కేసును బెంచ్ మీదికి వచ్చేలా లంబాడీలను ఎస్టీ జాబితాల నుండి తొలగించే వరకు ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమం చేసే బాధ్యత ఉన్నదని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గోగ్గేలా రామస్వామి అన్నారు.ఆదివాసి జాతిపై ముప్పు పొంచి ఉన్నదని ప్రతి ఒక్క మేధావి వర్గాలు ఆదివాసీ జనరల్ సంఘాల నాయకులు గమనించాలని ప్రజలు ప్రజానికవాదులు ఈ ముప్పును తిప్పి కొట్టాలంటే ఈ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ మే నెల 18 జరగబోయే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్క ఇంటి నుండి ముసలి ముతక్కా చిన్నపిల్లలు యువత యువకులు సైతం ఈ బహిరంగ సభకు వచ్చి వారి యొక్క మద్దతును తెలియజేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గోగ్గేలా రామస్వామి అన్నారు. చీమలగూడెం, చింతల పాడు, లక్ష్మీ పురం, లింగ గూడెం, దేవల గూడెం, రోళ్ల గడ్డ, సాయనపల్లి గ్రామలల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కృష్ణ, మూర్తి, రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డిపోనుండి సరస్వతి పుష్కరాలకు ఆర్టీసి బస్సులు

### డిఎం రామ్మోహన్ రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, మే 15:-** గోదావరి, ప్రాణహిత, సరస్వతి త్రివేణి సంగమం స్నానమైన శ్రీకాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు మిర్యాలగూడ నుండి ఈ నెల 26వరకు స్పెషల్ బస్సులను నడపనున్నట్టు మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహనరెడ్డి తెలిపారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహిస్తున్నారని, 30 మంది ఉంటే బస్సు నడుపుతామని ఆయన తెలిపారు. మిర్యాలగూడ నుండి వెళ్లే పెద్దలకు రూ.1,500లు, పిల్లలకు రూ.800లు ఛార్జీ ఉందని ఆయన తెలిపారు. ఆదివారం కూడ బస్సు నడిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) భారతీబాయి ఉన్నారు.

## ప్రధాని పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం



**పాల్వంచ మే 15 నవభూమి ప్రతినిది:** దేశం మీద, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మీద సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారి పై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాల్వంచ లో కొందరు పెహల్గామ్ పాపం ముష్కరులదా లేక మోదీ దా లోగుట్టు పెరుమాళ్ల కెరుక అని పోస్ట్ చేసారని, ఇట్టి విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. 22 ఏప్రిల్ 2025న భారత దేశంలోని జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలోని బైసరన్ పచ్చిక మైదానంలో పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు పర్యాటకుల బృందంపై కాల్పులు జరిపిన సంఘటన లో కనీసం 28 మంది మరణించగా, మరో 20 మందికి పైగా గాయ పడిన విషయం తెలిసిందే నన్నారు. ఇట్టి విషయం దేశం లోని ప్రజలందరు బాధపడ్డారని, కానీ కొందరు కేవలం బీజేపీ పార్టీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మీద ద్వేషం పెంచుకొని సోషల్ మీడియాలో భారత దేశం మీద దేశ సైనికుల మీద, దేశ ప్రధాన మంత్రి మీద విద్వేషపూరితంగా తప్పుడు సమాచారం ఇస్తు, ఫేస్ బుక్ లో పోస్ట్ లు చేస్తున్నరన్నారు. దానిలో భాగంగా పాల్వంచ లో కొందరు వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా దేశ ప్రధాని మోదీ పెహల్గామ్ లో పర్యాటకులని చంపించాడని, ఫేస్ బుక్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియా లో ఇలాంటి తప్పుడు ప్రచారం చెయ్యడం వలన సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రత కు ముప్పు కలుగుతుందన్నారు. ఈ విధంగా సోషల్ మీడియా ద్వారా పోస్ట్ లు పెట్టిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భట్టు నరేష్, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, సన్నీ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఎన్నిక



**జూలూరుపాడు, మే 15 (నవభూమి ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి కమిటీ ల నిర్మాణం లో బాగంగా గురువారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మోదుగు రామకృష్ణ,ఉపాధ్యక్షులుగా గుంటక నరసింహ, మండల ప్రధాన కార్యదర్శిగా ఉబ్బపల్లి రామును 15 మందితో కార్య వర్గాన్ని ఎన్నుకున్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మణుగూరులో ధాన్యం మాయం!?

◆ ధాన్యం కొనుగోలు నిర్వాహకుల చేతివాటం ◆ ధాన్యం కొనుగోలు చేసిన ట్రక్ షీట్ వివరాలు ఏవి?
◆ వచ్చిన ధాన్యం వచ్చినట్టే మాయం చేస్తున్న మిల్లర్లు ◆ ఆ మిల్లుపై అధికారుల మైత్రీ ఎందుకు



**మణుగూరు మే 15 నవభూమి ప్రతినిధి:** ధాన్యం దళారుల పాలవుతోంది. వడ్లు చేతి కొచ్చి పక్షం రోజులు గడుస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా.. ధాన్యం కాంటా పెట్ట లేదు. దీంతో వ్యాపారులకు, దళారులకు ఆశ్రయించి పంట ఉత్పత్తులను అమ్ముకోవాల్సి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు మండలంలోని పలు గ్రామాల్లో పొలాల వద్దకు దళారులు వెళ్లి ధాన్యం కొంటున్న పరిస్థితులు ఉన్నాయి. వారు ఇక్కడే తూకం వేసి క్వింటాలు రూ.1,900లు కొనుగోలు చేస్తున్నారు. అదే కల్లాల వద్ద ఆరబెట్టిన ధాన్యానికైతే క్వింటాలు రూ.2,200 వరకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2,330 ఉండగా 400 రూపాయలు తక్కువకే రైతులు అమ్ముకుంటున్నారు. మరి కొందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు పంటను తరలించినా.. కాంటా ఇంకా మొదలు కాకపోవడంతో వేచిచూడలేక దళారులను ఆశ్రయిస్తున్నారు.
సన్నరకం కూడా సన్న రకానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించినప్పటికి కూడా రైతులు విక్రయిస్తున్నారు. క్వింటాలు రూ.2,200ల వరకు దళారులే ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికై నా అధికారులు స్పందించి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటా వేయాలని రైతులు చెబుతున్నారు. వడ్లను విక్రయిస్తున్న అన్నదాత దక్కని మద్దతు ధర కేంద్రాల్లో ఏర్పాటు చేసినాజరగని కొనుగోళ్లు చేసేది లేక అందినకాడికి అమ్ముకుంటున్న రైతన్న... నిర్వాహకుల చేతివాటంధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం లోడు చేసే సమయంలో ఐకేపీ, రెవెన్యూ, పౌరసరఫరాల సిబ్బంది ట్రక్ షీట్ రాసి ఏ మిల్లుకు సరఫరా చేయాలో తెలియజేస్తారు. మిల్లు యజ మాని ట్రక్ షీట్ చూసి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి. ఇక్కడే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చేతివాటం చూపిస్తున్నారు. వ్యాపారులు రైతుల వద్ద కొన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్నట్టు చూపుతూ మిల్లులకు తరలిస్తున్నారు. ఇందుకు కొనుగోలు కేంద్రం ని ర్వాహకులు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమీషన్ వ్యాపారులు లారీకి ఇంతని కమీషన్ ముట్టచెబుతున్నారనే విమర్శ లు ఉన్నాయి. దీంతో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మిల్లర్ల జేబుల్లోకి చేరుతోంది. ధాన్యం కోనుగోలు చేసిన ట్రక్ షీట్ వివరాలు ఏవి?రైతుల వద్ద మిల్లర్లు కొన్న ధాన్యానికి ట్రక్ షీట్లు కొత్తగూడెం జిల్లా మణుగూరు కు చెందిన కొంతమంది రైస్ మిల్లర్లు గత నెలలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించకముందే సన్నరకం వడ్లు బీపీటి రకాలను నేరుగా రైతుల కల్లాల్లో కొనుగోలు చేశారు మణుగూరు ప్రాంతానికి చెందిన మిల్లులు సుమారుగా 100లది లారీల ధాన్యాన్ని రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి వాయిదా పద్ధతిలో రైతులకు చెల్లింపు సైతం చేశారు.కాగా ప్రభుత్వం చెల్లించే మద్దతు ధరకోసం మిల్లర్లకు అధికారులు సహకరించి ఆ ధాన్యాన్ని ఐకేపీ సెంటర్లలో కొనుగోలు చేసినట్టు ట్రక్ షీట్ జారీచేశారు. అయితే మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యానికి మిల్లర్లకు నేరుగా డబ్బు చెల్లించేందుకు డమ్మి రైతుల వివరాలను నమోదు చేసి ప్రభుత్వం నుండి అదనపు లాభం పొందిన మిల్లర్లు రైతులకు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను సైతం కొట్టేసే కుట్రకు తెరలేపడం ఇప్పుడు వివాదస్పదంగా మారింది. వచ్చిన ధాన్యం వచ్చినట్టే మాయం చేస్తున్న మిల్లర్లుప్రభుత్వం సీఎంఆర్ అప్పజెప్పేందుకు మిల్లర్లకు పంపిన ధాన్యంతో మిల్లర్లు దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. మిల్లులను పర్యవేక్షిస్తు ధాన్యం నిలువలను పరిశీలించాల్సిన అధికారులు అలసత్వం వహిస్తూ మిల్లర్ల అక్రమాలకు సహకరించడంతో దర్జాగా మార్కెట్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే సగం ధాన్యం మాయం చేసిన మిల్లర్లు మార్కెట్లో విక్రయించినట్టు ఆరోపణలు వెత్తుతున్నాయి. అధికారులు పర్యవేక్షిస్తూ మిల్లర్లను అరికడితే తప్ప అక్రమ దందా యథేచ్ఛగా సాగిస్తూ మరోమారు ప్రభుత్వానికి కుచ్చుటోపి పెట్టే ప్రమాదం లేకపోలేదు.ఆ మిల్లు పై అధికారుల మైత్రీ ఎందుకు?ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తాలు, తరుగు పేరులో రైతులను రైస్ మిల్లు యాజమాన్యం నిండా ముంచుతోంది. మణుగూరు మండల పరిధిలోని ఓ పారాబాయిల్డ్ రైస్ మిల్లు యాజమాన్యం ధాన్యంలో తాలు, తరుగు పేరుతో ముప్పుతిప్పలు పెడుతూ నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మిల్లు స్థాపించిన నాటి నుంచి తాలు, తరుగు ఇతర కారణాల పేరుతో ఇష్టారాజ్యంగా ధాన్యం తూకాల్లో కోతలు విధిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే మిల్లుకు ఇచ్చిన ధాన్యం సేకరణ టార్గెట్ పూర్తయిందని, అదనంగా ధాన్యం సేకరించాల్సి రావడంతో మిల్లు యాజమాన్యం కొర్రీలు పెడుతున్నట్లు ఐకేపీ నిర్వాహకులు, రైతులు పేర్కొంటున్నారు. బస్తాకు కిలో ధాన్యం కోత విధించడానికి ఒప్పుకున్నవారి ధాన్యం మాత్రం దిగుమతి చేసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.

### న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను

# ప్రోత్సహించాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

◆ తక్కువ పెట్టుబడితో మంచి పోషక విలువలతో కూడిన పంట సాగుకు చర్యలు ◆ న్యాచురల్ ఫార్మింగ్ రైతులకు ప్రత్యేకంగా ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు ◆ న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 15:** జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.న్యాచురల్ ఫార్మింగ్ క్రింద చేపట్టిన కార్యక్రమాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాచురల్ ఫార్మింగ్ పై వ్యవసాయ క్లస్టర్ వారీగా చేపట్టిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం న్యాచురల్ గా చేసే వ్యవసాయం ద్వారా వచ్చే పంటలో పోషక విలువలు అధికంగా ఉండేవని, నేడు ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతుకు పెట్టుబడి పెరగడంతో పాటు వచ్చే పంట దిగుబడిలో నాణ్యత ఉండటం లేదని, న్యాచురల్ ఫార్మింగ్ పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. మన పూర్వీకులు తిన్న ఆహారంలో ఉన్న పోషక విలువలలో నేడు మనకు కనీసం 20 శాతం మించి ఉండటం లేదని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ పై విస్తృత ప్రచారం కల్పించి, దీనికి ఆసక్తి కనబరిచిన రైతుల పొలాల దగ్గర ఫీల్డ్ సాయిల్ టెస్టింగ్ చేసే యంత్రాలు తెప్పించుకొని సాయిల్ ప్రొఫైల్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. పొలాలలో ఉన్న లోపాలను పరిశీలించి న్యాచురల్ గా అధిగమించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టాలని గుర్తించి రైతులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. రైతులు న్యాచురల్ పద్ధతులను పాటిస్తున్నార లేద వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించాలని అన్నారు. రైతులతో ఎప్పటికప్పుడు సంప్రదించేందుకు గ్రామాలలో ఇద్దరు రైతు మిత్రలను వారం రోజులలో ఎంపిక చేసుకోవాలని అన్నారు. ఒక క్లస్టర్ లో ఒక క్రాప్, రైతులను వ్యవసాయ విస్తరణ అధికారి ఎంపిక చేసుకొని అక్కడ న్యాచురల్ ఫార్మింగ్ జరిగేలా చూడాలని, 6 నెలల తర్వాత పండిన పంటకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దగ్గర ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పండించిన పంటలు అమ్ముకునేందుకు కూడా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ వద్ద కేవలం ఆర్గానిక్, న్యాచురల్ పద్ధతులలో పండిన పంటలు మాత్రమే అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని, ముందుగా పంట పొలాల దగ్గర పరీక్షలు నిర్వహించి, న్యాచురల్ పద్ధతిలో సాగు జరిగిందని ధృవీకరించిన తర్వాతే మార్కెట్ లో అవకాశం కల్పిస్తామని అన్నారు. మనం న్యాచురల్ ఫార్మింగ్ చేసిన తర్వాత సాయిల్ టెస్టింగ్ చేసి ఎటువంటి మార్పులు వచ్చాయో పరిశీలించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ చేసే దగ్గర రెగ్యులర్ గా సాయిల్ టెస్టింగ్ చేస్తామని, రెగ్యులర్ గా సాయిల్ ప్రొఫైల్ పెరగాలని, పెట్టుబడి తగ్గి, పంట దిగుబడి పెరగాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పంటలు పండించే రైతుల పద్ధతులను గ్రామాలలో ఇతర రైతులకు చూపించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ కు డిమాండ్ వచ్చిన తర్వాత గ్రామాల వారీగా కూడా మనం ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఆర్గానిక్ పద్ధతుల్లో సాగుచేసిన పంటలను తినడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని దీని పట్ల ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. న్యాచురల్ పద్ధతుల్లో సాగు చేసే రైతులకు అవసరమైన పశు వుల మల విసర్జనలు, ఇతర ఇన్ పుట్ పరికరాలను అందేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. ఆర్గానిక్ ఫార్మర్ రామిరెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి వర్మి కంపోస్ట్ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు చేస్తే రైతులు న్యాచురల్ ఫార్మింగ్ వైపు పెద్ద ఎత్తున ముందుకు వచ్చే ఆస్కారం ఉంటుందని అన్నారు. రైతులకు న్యాచురల్ ఫార్మింగ్ చేసేందుకు వీలుగా ఇన్ పుట్ యూనిట్లను అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణకు ఒప్పుకొన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు

**మహబూబ్‌నగర్-(నవభూమి :** రాష్ట్ర ఉన్న త విద్యా మండలి, ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు సానుకూల స్పందన రావడంతో వాయిదా పడుతూ వచ్చిన డిగ్రీ వార్షిక పరీక్షలు ఎట్టకేలకు ఈనెల 15వ తేదీ నుంచి ప్రా రంభం కానున్నాయి. పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి యూ నివర్సిటీ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం యూజీ (డిగ్రీ) పరీక్షలు కొనసాగనున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల పరిధిలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరీక్షలను బహిష్కరించి ఆందోళన చేస్తున్న విషయం విధితమే. ముఖ్యమంత్రి, ఉ న్నత విద్యామండలి, ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు సానుకూల స్పందన రావడంతో రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇందు లో భాగంగా పీయూ విడుదల చేసిన రీ షెడ్యూల్ ప్రకారంపరీక్షలు ప్రారంభం కానున్నాయి.నేటినుంచి పరీక్షలు ప్రారంభంపాలమూరు యూనివర్సిటీ ఇప్పటికే విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 15నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే విద్యార్థులు గతం లో తీసుకున్న పాత హాల్ టికెట్‌తో వచ్చినా పరీక్షలకు అనుమతిస్తారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ, బీఏ(ఎల్) (సీబీసీఎస్) పరీక్షల నిర్వహణకు సంబంధించి రీషెడ్యూల్‌కు అనుగుణంగా పరీక్షలు కొనసాగుతాయి. ఇందులో ఎటువంటి సందేహం లేదు.యూజీ 2, 4, 6వ సెమిస్టర్స్ (రెగ్యూలర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్)తో పాటు సెమిస్టర్ -5 (బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్) థియరీ పరీక్షలు, ఫోర్త్ ఇయర్ ఇంటిగ్రేటెడ్ బీఈడీ(బీఎస్సీ బీఈడీ అండ్ బీఏ, బీఈడీ) 2, 4, 6వ సెమిస్టర్ (రెగ్యూలర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్) థియరీ పరీక్షలు 15నుంచి టైంటేబుల్‌కు అనుగుణంగా కొనసాగుతాయి. ఈ పరీక్షల నిర్వహణకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 47 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణపై ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో పీయూ పరీక్షల నిర్వహణ అధికారి ప్రవీణ సమావేశం ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణను వివరించారు.

## 20న దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలి

### సీఐటీయు నేత భూక్య రమేష్



**కొత్తగూడెం మే 15 నవభూమి ప్రతినిధి:** మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కొత్తగూడెం పట్టణంలో ఉన్నటువంటి అన్ని వర్గాల కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు నాయకుడు భూక్య రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో ఆటో కార్మికుల వద్ద కార్ డ్రైవర్ కార్మికుల వద్ద, ఆర్టీసీ కార్మికుల వద్ద, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అన్ని అడ్డాల వద్ద సిఐటీయు ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్స్ నిర్వహించారు. భూక్య రమేష్ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా సంపాదించిన సంపాదన మొత్తం టాక్స్ లకే కట్టే విధంగా ఉన్నటువంటి చట్టాలన్నీ రద్దుచేసి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టాక్సీల పేరుతో ఇన్సూరెన్స్ ల పేరుతో ఫైనాన్స్ పేరుతో ఆర్థిక సమస్యలతో ఇప్పటికే సతమవుతమవుతున్న ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ ప్రభుత్వమే ప్రత్యేకమైన పథకం ద్వారా సహకార్ ఏర్పాటుచేసి ఈ యాప్ ద్వారా ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కిరాయిలు అందేలాగా ప్రజలకు అనుసంధానం చేస్తూ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి కార్మికులకు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు కోరారు కార్మిక చట్టాల ప్రకారం సహాయం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. ఈ బాధ్యతనుండి తప్పుకొని నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేలా మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె జరగబోతుందని, భారతదేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కార్మికులు గణేష్, రవి, నరసింహ, సైదులు, వీరస్వామి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో పోలీసుల సోదాలు



**ఖమ్మం, నవభూమి, మే 15:** నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో ఖమ్మం డివిజన్ పోలీసులు సోదాలు నిర్వహించినట్లు టౌన్ ఏసీపీ ఎస్ వెంకట రమణమూర్తి తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాకబండ బజార్, టిన్జీవోస్ కాలనీ, వేణుగోపాలనగర్,పంపింగ్ వెల్ రోడ్డు, గాంధీనగర్, ఆల్లీపురం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాలలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనాధికార చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు. లక్షల విలువ చేసే 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు, 12 చిట్టి బుక్స్ లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహుకులు కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురి పై ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, ఖ్షినాపురం హవేలీ, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను అసరగా తీసుకొని గిరిగిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. ఎవరైనా ఆనాధికార చిట్టీలు, అక్రమ ఫైనాన్స్, గిరిగిరి నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

### ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**భద్రాచలం మే 15 నవభూమి ప్రతినిధి:** శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం ఏఎస్పీ కార్యాలయంలో మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు.వచ్చే నెల జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ పీస్ కమిటీ సమావేశంలో టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, భద్రాచలంలోని మత పెద్దలు పాల్గొన్నారు.

